

# జై భీమ్

తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 151 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 28, ఏప్రిల్ 2025 | పేజీలు 4 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# ఓరుగల్లులో.. గర్జించిన గులాబీ దళపతి



**డాక్టర్ బరిగెల శివ**
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

దగాపడ్డ తెలంగాణను భరిగీసి... నిలబడి కొట్లాడి తెచ్చుకున్నామని హన్మకొండ జిల్లాలోనీ ఎల్కతుర్తి మండలంలో జరిగిన భీఆర్ఎస్ రజతోత్సవ సభలో గులాబీ బాస్ కేసీఆర్ మాట్లాడిన మాటలు తెలంగాణ ప్రజలను ఒక్కసారిగా ఆలోచింపజేశాయని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. ఊహించినట్టుగానే సభ కిక్కిరిసిన జనంతో నిండుకొని పోయిందన్నారు. 1969 లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేక రాష్ట్రం కావాలని పోరాడిన ఉద్యమకారులను 369 మందిని పిట్టలను కాల్చినట్టు కాల్చి చంపిందని కేసీఆర్ పలికిన మాటలకు ఏకీభవించారు. 2009 నుండి 2014 వరకు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మలిదశ ఉద్యమ పోరాటంలో నాటి కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించినట్లు ప్రకటిస్తూనే మళ్లీ వెనక్కి తీసుకోవడం వల్ల అట్టి మధ్యకాలంలో జరిగిన ఆలస్యంతో 1200 మంది తెలంగాణ ఉద్యమకారులను బలిగొన్నదని కేసీఆర్ మాట్లాడిన మాటలకు ఏకీభవించారు. గత్యంతరం లేక కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చిందే తప్ప ప్రేమతో కాదన్న సంగతిని తెలంగాణ ప్రజలు ఎప్పుడో గమనించారన్నారు. తెలంగాణ పదాన్ని నిర్మూలించి... నిషేధించాలని ఉమ్మడి

- మిగతా 2లో..

రజితోత్సవ సభతో రాజీలేని పోరాటం
దివ్యాంగులను మోసగించారు సిగ్గు అనిపించడం లేదా.!
బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం
కమీషన్ల కాంగ్రెస్ గా పాలన కొనసాగుతుంది
ప్రజాస్వామ్యాన్ని అణిచివేస్తున్నారు
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం రాజీలేని పోరాటం చేశాము
18 నెలలకే కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో పూర్తి అవిశ్వాసం నెలకొంది
మూడు మెడికల్ కాలేజీలను 33కు పెంచాం
60 ఏళ్ల సమస్య రాష్ట్రంలో మల్లగొల్లాలు పడ్డాం
దగాపడ్డ తెలంగాణను చేదించి సాధించుకున్నాం
రాష్ట్రానికి అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ విలన్ కాంగ్రెస్ పార్టీ
రజతోత్సవ సభలో కెసిఆర్ సందేశం
కెసిఆర్ నోట ప్రముఖుల పేర్లు
బీఆర్ఎస్ సభ సక్సెస్ డాక్టర్ బరిగెల శివ



## గత సీఎం పరిపాలన వల్ల ధనిక రాష్ట్రం అప్పులపాలైంది

అప్పులున్నా.. ప్రజలకు సంక్షేమం అందిస్తున్నాం
మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

4

## లవ్ మ్యారేజి చేసుకుందని కూతుర్ని కాల్చి చంపిన రిటైర్డ్ ఎస్సై

ప్రేమ వివాహం చేసుకున్న కుమార్తెను కన్నతండ్రే కిరాతకంగా కాల్చి చంపిన దారుణ ఘటన మహారాష్ట్రలో చోటుచేసుకుంది. బంధువుల ఇంట్లో జరుగుతున్న పెళ్లి వేడుకకు భర్తతో కలిసి కుమార్తె హాజరుకాగా, ఈ విషయం తెలుసుకున్న తండ్రి అక్కడికి చేరుకుని విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో యువతి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, ఆమె భర్త గాయపడ్డాడు. జల్గావ్ జిల్లాలో శనివారం రాత్రి ఈ విషాద సంఘటన జరిగింది. వివరాల్లోకి వెళితే.. జల్గావ్‌కు చెందిన తృప్తి (24), అవినాష్ వాగ్ (28) ప్రేమించుకున్నారు. పెద్దల అంగీకారంతో నిమిత్తం లేకుండా రెండేళ్ల క్రితం వారిద్దరూ వివాహం చేసుకున్నారు. తృప్తి తండ్రి, రిటైర్డ్ సీఆర్పీఎఫ్ ఎస్ఐ అయిన కిరణ్ మాంగ్లేకు ఈ పెళ్లి ఏమాత్రం ఇష్టం లేదు. అప్పటి నుంచి కూతురు, అల్లుడిపై ఆయన కోపంగా ఉన్నాడు. కాగా, శనివారం రాత్రి చోప్డా పట్టణంలో అవినాష్ సోదరి హల్దీ కార్యక్రమం (పసుపు వేడుక) జరిగింది. ఈ వేడుకకు తృప్తి, అవినాష్ దంపతులు హాజరయ్యారు. ఈ విషయం కిరణ్ మాంగ్లేకు తెలిసింది. దీంతో తీవ్ర ఆగ్రహంతో అక్కడకు చేరుకుని, తన వెంట తెచ్చుకున్న సర్వీస్ రివాల్వర్‌తో కూతురు తృప్తిపై కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో తృప్తి అక్కడికక్కడే కుప్పకూలి ప్రాణాలు విడిచింది. భార్యను కాపాడేందుకు ప్రయత్నించిన అవినాష్ వాగ్ కూడా కాల్పుల్లో గాయపడ్డాడు. కళ్ల ముందే జరిగిన ఈ దారుణాన్ని చూసి పెళ్లి వేడుకకు హాజరైన బంధువులు, అతిథులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. కిరణ్ మాంగ్లేను పట్టుకుని తీవ్రంగా కొట్టారు. ఈ దాడిలో కిరణ్ కూడా తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. తృప్తి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాల్పుల్లో గాయపడిన అవినాష్‌ను, అతిథుల దాడిలో గాయపడిన కిరణ్ మాంగ్లేను చికిత్స కోసం జల్గావ్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ దారుణ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## సారు మనస్తత్వమే.. సార్ గొప్పతనం





**ఆదర్శవంతమైన జీవితానికి అపురూపమైన ఉదాహరణుడు**
**కర్ణాటక మాజీ డిజిపి పుట్టపాగ రవీంద్రనాథ్ ఐపీఎస్ ను ఘనంగా సన్మానించిన జై భీమ్ చైర్మన్**

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

కర్ణాటక రాష్ట్ర మాజీ డిజిపి పుట్టపాగ రవీంద్రనాథ్ ఐపీఎస్‌ను జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ ఘనంగా సన్మానించారు.నాగర్ కర్నూల్ జిల్లాలోనీ ఐక్యత సమాజ సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ స్టేట్ ర్యాంకు వచ్చినటువంటి విద్యార్థులకు నిర్వహించబడిన చిరు సన్మానంలో భాగంగా ముఖ్య అతిదులుగా పిలవబడినటువంటి మాజీ డిజిపి,జై భీమ్ సంస్థల చైర్మన్ ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.మాజీ డిజిపి రవీంద్రనాథ్ ఐపీఎస్ అధికారిపై తనకున్న అత్యంత గౌరవాన్ని జై భీమ్ సంస్థల చైర్మన్ మహనీయుల చిత్రపటాన్ని బహుకరిస్తూ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తన అనుచరులు రవి,వినయ్,తో పాటు మాజీ ఏసీపీ గంగాధర్,అద్వకేట్ రాంజీ చక్రవర్తి పాల్గొన్నారు.



## తెలంగాణ సీఎస్‌గా కె.రామకృష్ణారావు నియామకం

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణారావు నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత సీఎస్ శాంతి కుమారి ఈ నెల 30 పదవీవిరమణ చేయనున్నారు. 1991 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన కె.రామకృష్ణారావు ప్రస్తుతం ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# ఓరుగల్లులో "గర్జించిన" గులాబీ దళపతి

మొదటి పేజీ తరువాయి





రాష్ట్ర పాలకులు (చంద్రబాబు... వైఎస్సార్) తీవ్రంగా ప్రయత్నించారన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలు ఒక్కసారిగా అదుపుతపుతున్నాయని పేర్కొన్నారు. కేంద్రం అవలంబిస్తున్న విధానాలను రాష్ట్రం అనుసరిస్తుండడం సరైనది కాదన్నారు. మతకల్లోలాలకు కేంద్ర బిందువుగా భారతదేశాన్ని తయారు చేయాలని కుట్ర పన్నుతున్న బిజెపి ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వత్తాసు పలకడం,మద్దతునివ్వడం పూర్తి విరుద్ధమన్నారు. ఫహల్గాం దాడిలో తీవ్రవాదులు భారతీయులైన సామాన్యులను హతమారిస్తే దేశమంతా సంఘీభావం తెలపడంలో మద్దతుగా నిలవడంలో ఏ మాత్రం తప్పు లేదని స్పష్టం చేశారు. అదే తరహాలో మతాల ముసుగులో భారత దేశంలోని అన్ని రాష్ట్రాలలో విచక్షణ రహితమైన దాడులను కొనసాగిస్తూ హత్యలు చేయిస్తూ మర్డర్లు చేయిస్తూ మానభంగాలు చేయిస్తూ దౌర్జన్యాలు చేయిస్తూ ఆస్తుల నష్టం చేయిస్తూ ప్రాణనష్టాన్ని చేయిస్తూ ఉగ్రవాదుల కన్నా హీనంగా ప్రవర్తిస్తున్న పరిస్థితులకు కారకులు ఎవరు అంటూ ప్రశ్నించారు. ఉగ్రవాదుల దాడులు భారత సరిహద్దుల్లో బిజెపి ప్రభుత్వ హయంలో గడుస్తున్న 11 సంవత్సరాలుగా రెండుసార్లు దాడులు జరగగా... దేశవ్యాప్తంగా మణిపూర్ లాంటి రాష్ట్రంలో ఉగ్రవాదుల కన్నా కిరాతకంగా లక్షలాది మందిని మండుటెండల్లో మంటల్లో కాల్చి చంపుతూ చిత్ర వధకు గురి చేస్తుంటే ఒక్కడుంటే ఒక్కడు సంఘీభావం తెలిపిన నాయకుడు లేదరన్నారు. దేశవ్యాప్తంగా మానవ రూపంలోని క్రూర మృగాలను తయారుచేసి ఇతర మతస్తులను ఉగ్రవాదుల కన్నా తీవ్రంగా హతమారుస్తుంటే ప్రభుత్వాలు,చట్టాలు, న్యాయస్థానాలు, పోలీస్ వ్యవస్థలు ,చేతులు ముడుచుకొని కూర్చుంటున్నాయన్నారు. దేశం ఎటు పోతుందో ఎవరికి తెలియదు గానీ ప్రజల ప్రాణాలు మాత్రం గాల్లో కలుస్తున్నాయన్నారు. నాడు పుల్వామా... నేడు ఫహల్గాం దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు ఎక్కడ నుండి వచ్చారు ఎలా వచ్చారు ఎందుకు ఇలాంటి దుర్ఘటనలకు పాల్పడ్డారు అది కూడా ఎన్నికల సమయాల్లో ఎందుకు ఇలాంటి దాడులు జరుగుతున్నాయన్నది కేంద్ర ప్రభుత్వ నిఘవర్గాలు ఇప్పటివరకు వెల్లడించలేకపోవడం దేశ భద్రతకు అవమానకరమన్నారు. చత్తీస్గడ్ లో ఆపరేషన్ కగార్ అనే పేరు మీద సామాన్య బడుగు జీవులను ఎన్కౌంటర్లతో కిరాతకంగా హతమారుస్తున్నారని తప్పు పట్టారు. ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలకు రక్షణగా ఉండాల్సింది పోయి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ప్రజల ప్రాణాలను కిరాతకంగా హతమారుస్తుందన్నారు. మతం ముసుగులో దాడులతో దేశం మొత్తం గందరగోళంలోనికి నెట్టు వేయబడిందన్నారు.

**గర్జించిన "కెరటం" గులాబీ బాస్..**

చాలా రోజుల తర్వాత బహిరంగ సభలో గులాబీ బాస్ కెసిఆర్ మాట్లాడడం వినాలని కోట్ల మంది ప్రజలు ఎంతో ఆతృతంగా ఎదురుచూసిన వేళ ఎల్కతుర్తి మండలంలో జరిగిన భీఆర్ఎస్ బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సాధారణంగానే మాట్లాడినట్టుగా ప్రజలు భావిస్తున్నప్పటికిని తన ప్రసంగంలో ప్రాముఖ్యమైన ప్రధానమైన అంశాలను తెలంగాణ ప్రజల ముందుకు తీసుకొచ్చారు. కన్న తండ్రిని జన్మభూమిని మించినది ఈ లోకంలో ఏదీ లేదని ఓరుగల్లుపై తన అభిమానాన్ని చాటిచెప్పారు. బలిదానాలు ఉద్యమాలు లక్ష్యంగా పెట్టుకొని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యమ ప్రస్థానం వెలకట్టి లేనిదన్నారు. వరంగల్ నేలకు వందనం అమరులకు పాదాభివందనం చేశారు.ఓరుగల్లు ప్రాంతాన్ని శభాస్థలిగా ఎన్నుకోవడానికి రాణి రుద్రమదేవి ,సమ్మక్క, సారలమ్మ, చాకలి ఐలమ్మ,, కొండా లక్ష్మణ్ బాపూజీ,... ఇలా చెప్పుకుంటూ పోతే అనేక మహానుభావుల పోరాటాల ఉద్యమ చరిత్ర కలిగిన నేలగా మరపురాని జ్ఞాపకాలను మిగిల్చిన గడ్డగా రూపొందడం వల్లనే ఓరుగల్లు ప్రాంతంలో 25 సంవత్సరాల భీఆర్ఎస్ సభను నిర్వహించుకోవాలని నిర్ణయించారూ. కెసిఆర్ ప్రసంగిస్తూ జాతీయ స్థాయి పార్టీలు కనికరం లేని విధంగా రాష్ట్రాలపై ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ, ఆధిపత్యం చెలాయిస్తాయని తెలుపుతూ ప్రాంతీయ పార్టీలు కేవలం రాష్ట్ర భవిష్యత్తు కోసమే పుట్టడం అనేది గొప్పతనంగా భావించాలి అన్నారు. 25 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ పార్టీ ప్రస్థానంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉన్నతమైన పదవులను లెక్కచేయకుండా పదవుల త్యాగాల కోసమే ఏర్పడిన పార్టీగా భీఆర్ఎస్ పార్టీ చరిత్ర పుటల్లో నిలిచిందన్నారు. భీఆర్ఎస్ లాంటి ప్రాంతీయ పార్టీ జాతీయ పార్టీగా ఎదుగుతున్నందునని భీఆర్ఎస్ పార్టీపై కుట్రలుపన్ని అనిచివేసే ప్రయత్నాలు ఎన్నో చేశారన్నారు. మొనగాడని మొలకెయ్యనీకి పిలిస్తే ఎలుక పిల్లి అడ్డమొచ్చిందని ఎల్లెలుకల పడ్డట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం గోల్మాల్ పాలనతో అబద్దాలకు పాల్పడుతూ ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి వాటి అమలులో పూర్తిగా విఫలమవుతుందని కేసీఆర్ తీవ్రంగా విమర్శించారు. ముఖ్యంగా ప్రజా సంక్షేమం, మంచినీటి సంక్షేమం, రైతు సంక్షేమం,విత్తనాల పంపిణీ సంక్షేమం,ధాన్యం కొనుగోలు సంక్షేమం, పల్లెల అభివృద్ధి, పట్టణాల అభివృద్ధిని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విడమరచిందనీ విమర్శించారు. సంచులు నింపుడు సూట్ కేసులు మోసుడు తప్ప తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కుంటపడిందన్నారు.పడావు భూములను పంట భూములుగా మార్చుకొని పంజాబ్ లాంటి రాష్ట్రాన్ని తలదన్నే విధంగా రైతు సాగుపడి భూములను లక్షల ఎకరాల్లో అభివృద్ధి పరచిన ఘనత బీఆర్ఎస్ దేనన్నారు. దివ్యాంగుల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విడమర్చిందని తీవ్రంగా విమర్శించారు. అవివేకం అజ్ఞానంతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని గతంలో ప్రతి సంవత్సరం 10 నుండి 15 వేల కోట్ల రూపాయలను ఆదాయాన్ని భీఆర్ఎస్ పార్టీ పెంచి చూపించమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత దయనీయమైన స్థితిలో జీవిస్తున్న వికలాంగులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా దెబ్బతీసిందని మండిపడ్డారు. దివ్యాంగుల సంక్షేమానికి భీఆర్ఎస్ ప్రభుత్వం పెన్షన్లను ఇవ్వడంతో పాటు అనేక రకాలుగా ఆదుకున్నామన్నారు. బిజెపి ప్రభుత్వం గురించి మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు ప్రజల ప్రాణాలు అంటే బిజెపికి లెక్కలేదని దేశవ్యాప్తంగా జరుగుతున్న అప్రజాస్వామికమైన అల్లర్లు దాడులు ,కొట్టి చంపడాలు, ప్రాణాలు తీయడం లాంటివి , దేశంలో ఎక్కడ చూసినా విచ్చలవిడిగా జరిగిపోతున్నాయన్నారు. చతిస్గడ్ లాంటి రాష్ట్రంలో అడవిలో నివసిస్తున్న వెనుకబడిన తరగతుల వారిని ఎన్కౌంటర్ల పేర్ల మీద క్రూరంగా హతమార్చడం బిజెపి ప్రభుత్వానికి తగదన్నారు ఏరి పారేద్దాం కోసి పారేద్దాం నరికి పారిద్దాం అనే సూత్రాన్ని బిజెపి పక్కన పెట్టాలన్నారు. ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి స్వార్థం కోసం పనిచేసే ప్రభుత్వాలు కూలిపోకత తప్పదని సందేశం ఇచ్చారు. పాలకుల పాలన నచ్చక ప్రజలే తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయంటూ గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా బిజెపి పాలిత ప్రాంతం, బిజెపి ఏతర పాలిత ప్రాంతాల్లో అన్ని రాష్ట్రాలలో ప్రజలకు అందుబాటులో లేని ప్రభుత్వాల పాలనలు కొనసాగుతున్నాయని తీవ్రంగా విమర్శించారు. దేశవ్యాప్తంగా శాంతి భద్రతలు అదుపు తప్పిపోయాయని తెలంగాణ రాష్ట్రంలో భీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దేశవ్యాప్తంగా మతకల్లోలాలపై విద్వాంసాలు సృష్టించబడకుండా పోరాటం చేయగలిగామని గుర్తుకు చేశారు. తెలంగాణ శాంతి భద్రతల ప్రభావం దేశం మొత్తం గర్వపడేలా కొనసాగించామన్నారు అన్ని మతాలకు సామాన ప్రాధాన్యతను కల్పించిన ఘనత భీఆర్ఎస్ పార్టీదేనన్నారు. కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను తిరిగి కాపాడుకునే ప్రయత్నంలో భీఆర్ఎస్ పార్టీ తలపెట్టబోయే ప్రజారక్షణ, తెలంగాణ రక్షణ, ప్రజాస్వామ్య రక్షణ, ఉద్యమాలకు తెలంగాణ వాదులు అన్ని మతాల ప్రజలు ఐక్యమత్యంతో సహకరిస్తూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## మత్తు పదార్థాల నియంత్రణలో శ్రమించిన అధికారులకు డీజీపీ చేతుల మీదుగా రివార్డులు



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

విస్తృత స్థాయిలో మత్తు పదార్థాలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరచిన వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారులకు రాష్ట్ర డీజీపి చేతుల మీదుగా రివార్డులు అందుకున్నారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో శనివారం రాత్రి హైదరాబాద్ డీజీపీ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో యాంటీ నార్కోటిక్స్ అధ్వర్యంలో గంజాయి లాంటి మత్తు పదార్థాలను పట్టుకొవడం శ్రమించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఇన్స్ స్పెక్టర్లు కరుణాకర్, సుధాకర్ రెడ్డి, సార్ల రాజు, శ్రీధర్ ను రాష్ట్ర డీజీపీ డా.జితేందర్ అభినందించి రివార్డులను అందజేసారు. ఈ సందర్భంగా రివార్డులను అందుకున్న అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు.

## ప్రజా బహిరంగ సభలను బహిష్కరించాలి

### రాజనాల శ్రీహరి పిలుపు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



టిఆర్ఎస్ కోట్ల డబ్బులు వృధా చేసి ఏమి సాధిస్తారు. ఒక పక్కన పొల్యూషన్ నిరంతరించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సభలు చేస్తూ ఉంటే అని రాజకీయ పార్టీలు మాత్రం సభలు నిర్వహించడం బాధాకరం దీనివల్ల ఏమి సాధిస్తారని రాజనాల శ్రీహరి రాజకీయ పార్టీలకు సూటి ప్రశ్న అడుగుతున్నారు. సభల ద్వారా మహిళలు రోడ్లపైకి లాగడం మద్యం సేవించి రోడ్డు ప్రమాదాలను గురవుతున్న ట్రాన్స్పోర్టేషన్ ద్వారా పొల్యూషన్ పెరగడం, ప్రజలకు డబ్బులు ఇచ్చి, అవినీతి పరులను చేయడం ఫ్లెక్సీల వాళ్ళ పొల్యూషన్, మద్యం పంచడం ద్వారా వారి ఆరోగ్యాన్ని పాడు చేసుకోవడం వల్ల ఏది సాధిస్తారు. అమెరికాను చూసి నేర్చుకోవాలని, బ్యాటరీ బస్సుల ద్వారా పొల్యూషన్ నియంత్రించాలని కేంద్రం ఆలోచన ఉందని, ఇటువంటి రాజకీయాల పార్టీలకు ఒకటే చెబుతున్న అని రాజకీయ పార్టీలు బహిరంగ సభలను బహిష్కరించాలని కోరుతూ రాజనాల శ్రీహరి ఒక ప్రకటనలో తెలిపారు.

## సమాజ సేవకుడు బి ఎన్ వెంకటేష్ కు డాక్టరేట్

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**






కర్ణాటక భీమవాదా దళిత సంఘర్ష్ సమితి రాష్ట్ర కన్వీనర్ బి. ఎన్ వెంకటేష్ కు ఎఎస్ఐఎ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్శిటీ యుఎస్ఎ మరియు ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ 2025 సంవత్సరంలో వెంకటేష్ని సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్తో సత్కరించింది. తన సంపాదనలో కొంతైనా సామాజిక, ఆధ్యాత్మిక సేవకు హెచ్చించాలనే దృక్పాథంతో కార్మికులకు పేదలకు తన వంతు సాయం చేస్తున్నారు. ఆయన చేసిన సేవలను గుర్తించి ఎఎస్ఐఎ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్శిటీ యుఎస్ఎ మరియు ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రదానం చేసింది. బి ఎన్ వెంకటేష్ స్వతహాగా మృదు స్వభావి. ఆయన కష్టాల్లో ఉన్నవారికి చేయూత అందిస్తూ, గత 15 ఏళ్లుగా దళితుల కోసం ఉద్యమాలు చేస్తూ రాణిస్తున్నారు. బి ఎన్ వెంకటేష్ కర్ణాటక దళిత సంఘటన సమితి సంఘం ఆధ్వర్యంలో ప్రతిఏటా అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తూ తన వంతు సహకారం అందిస్తున్నారు. నిరు పేదలకు ఆర్థిక సహాయం చేస్తున్నారు. కరోనా మొదటి, రెండు దశల్లో వందలాది మంది కార్మికులకు రూ.లక్షల విలువైన కూరగాయలు, నిత్యావసర సరుకులు అందించారు. కరోనా, లాక్ డౌన్ కారణంగా ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న వందలాది మంది పేద కుటుంబాలకు, పలు వార్డుల్లో పేదలకు ఆర్థిక సహకారం అందించారు. బి ఎన్ వెంకటేష్ చేస్తున్న సేవలను గుర్తించి ఎఎస్ఐఎ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్శిటీ యుఎస్ఎ మరియు ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ 2025 డాక్టరేట్ అవార్డును ప్రదానం చేసింది. డాక్టరేట్ అందుకోవడం పట్ల, సంఘం నాయకులు కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధ బసవ అంబేద్కర్ వారి ఆశీస్సులతో నాకు డాక్టరేట్ వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు.

# నవ సమాజ నిర్మాణంలో..
# విద్యార్థుల పాత్ర కీలకం







**విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలి**
**భవిష్యత్తు తరాలకు ఆదర్శవంతమైన విద్య అందించబడాలి**
**విద్యార్థుల ఎదుగుదలలో సహకరించిన వాళ్ళు ఎప్పుడు గొప్పోల్లే**
**పోటీ ప్రపంచంలో కష్టపడి చదివితేనే భవిష్యత్తు ఉంటుంది**
**ఇంటర్మీడియట్ విద్యార్థుల సన్మాన కార్యక్రమంలో మాజీ డీజీపీ ఐపీఎస్ రవీంద్రనాథ్**

**నాగర్ కర్నూల్ (జై భీమ్ న్యూస్)**

చదువుతో విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలని విశ్రాంత డీజీపీ డా.పుట్టపాగా రవీంద్రనాథ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రం లోని సింగల్ విండో కార్యాలయం లో ఐక్యత సమాజ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులు కు సన్మానం చేసారు. జిల్లాలో ని ఇంటర్ లో ప్రతిభ కనcబర్చిన విద్యార్థులు కు పుట్టపాగా మహేంద్రనాథ్ స్మారక విద్యా పురస్కారాలు అందజేశారు.మెమంటో శాలువాలు కప్పి సన్మానించారు ముఖ్య అతిథి గా పాల్గొన్న మహేంద్ర నాథ్ తనయుడు డా పుట్టపాగా రవీంద్ర నాథ్ మాట్లాడుతూ,ప్రభుత్వ కళాశాలలో చదివి పేద విద్యార్థులు కు మంచి ర్యాంకులు పొందడం అభినందనీయం అన్నారు.తన తండ్రి మహేంద్రనాథ్ విద్య కు ప్రాముఖ్యత ఇచ్చే వారన్నారు. ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ,మాదనం గంగాధర్ డి.ఎస్.పి ఐక్యత సమాజ సంస్థ ప్రతినిధులు కళ్యాణం నర్సిహ్మా,భగవేణి నరసింహులు,బాలరాజు, డా.రాఘవులు ,న్యాయవాది రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్‌కు రివార్డు

**డీజీపీ చేతులు మీదుగా రివార్డు అందుకున్న సిఐ పెండ్యాల దేవేందర్**



**మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్ టాస్క్ ఫోర్స్ విభాగంలో విధులు నిర్వహించిన సీఐ పెండ్యాల దేవేందర్ కు మాదకద్రవ్యాలు నిర్మూలనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా రివార్డు ..ఈ సందర్భంగా సిఐ పెండ్యాల దేవేందర్ మాట్లాడుతూ... మాదకద్రవ్యాలు నిర్మూలనలో భాగంగా నాకు అవార్డు రావడం అవార్డుని తెలంగాణ రాష్ట్ర డిజిపి చేతుల మీద నుంచి అందుకోవటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అలాగే యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి వారి భవిష్యత్తుకు బాటలు వేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఈ సందర్భంగా సిఐ పెండ్యాల దేవేందర్ యువతకు సందేశం ఇచ్చారు.

# ఆస్తి తగాదాలతో... తమ్ముడి కుటుంబంపై అన్న దాడి

**తగలబెట్టిన ద్విచక్ర వాహనం, కారు అద్దాలు ధ్వంసం**
**న్యాయం చేయాలని వేడుకుంటున్న బాధితులు చల్ల ఉమారవి**



**మహబూబాద్ జిల్లా (మరిపెడ) జై భీమ్ న్యూస్**

ఆస్తి తగాదాలతో అన్నదమ్ముల మధ్య గొడవ జరగగా...తమ్ముడు భార్యపై అన్న పెట్రోల్ తో దాడి చేయగా త్రుటిలో తప్పించుకొని పక్కనే ఉన్న ద్విచక్ర వాహనం పూర్తిగా దగ్ధమైంది...అలాగే ఇంటిముందు పార్క్ చేసి ఉన్న కారు అద్దాలను పూర్తిగా ధ్వంసం చేశారు.. ఈ సంఘటన మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం వీరారం గ్రామంలో చోటుచేసుకుంది.. బాధితులు చల్ల ఉమారవి తెలిపిన వివరాల ప్రకారం ఐదు ఎకరాల భూమి విషయంలో గత పది సంవత్సరాల నుండి మా అన్న అయినా చల్ల సత్యనారాయణ భూ విషయంలో తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని,భూమిపై వస్తే బెదిరింపులకు గురి చేస్తూ వస్తున్నారన్నారు. మా తల్లిదండ్రులు చల్లా మల్సూర్ ఉపేంద్ర కు ముగ్గురు సంతానమని పెద్దవాడైన సత్యనారాయణ భూమి విషయంలో కన్న తల్లిదండ్రులకు,తోడబుట్టిన అన్నదమ్ములకు ఇబ్బందులకు గురి చేస్తూ ఒక్కరే భూమిని ఆక్రమించుకొని తింటున్నారన్నారు.. ఈ విషయమై రెండు నెలల క్రితం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని పోలీసులు ముగ్గురు సమభాగం తీసుకోవాలని తీర్పు చెప్పారన్నారు.. అందులో భాగంగానే 5 ఎకరాల మామిడి తోటలో నా భాగంలో నేను మామిడికాయలు కోస్తూ ఉండగా, పెట్రోల్ బాటిల్ తో వచ్చి నా భార్య పై దాడి చేయగా త్రుటిలో తప్పించుకుందని,పక్కనే ఉన్న ద్విచక్ర వాహనం పూర్తిగా కాలిపోయిందని, అలాగే కారు అద్దాలు ధ్వంసం చేసి రాళ్లతో కొట్టి అనరాని మాటలు తిడుతూ చంపేస్తానని బెదిరించారన్నారు.. రాజకీయ పలుకుబడితో నన్ను ఎవరు ఏం చేయలేరు అనే ధీమాతో అన్న అయినా సత్యనారాయణ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.. పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని, వీరారం గ్రామంలో బతకడానికి ఇబ్బందిగా ఉందని పోలీస్ వారు నాకు న్యాయం చేయాలని వేడుకున్నారు. అన్న చల్ల సత్యనారాయణ తో మాకు ప్రాణహాని ఉందని తెలిపారు.

## ఐపీఎల్ లో చరిత్ర సృష్టించిన సూర్యకుమార్ యాదవ్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 సీజన్‌లో ముంబయి ఇండియన్స్ స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఆదివారం నాడు వాంఖడే స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్ తో జరిగిన మ్యాచ్ సందర్భంగా సూర్య ఐపీఎల్ లో 4,000 పరుగుల మైలురాయిని అందుకున్నాడు. కేవలం 2714 బంతుల్లోనే ఈ ఘనత సాధించి, ఐపీఎల్‌లో అత్యంత వేగంగా 4000 పరుగులు పూర్తి చేసిన భారతీయ బ్యాటర్‌గా రికార్డుల్లోకి ఎక్కాడు. ఇంతకుముందు ఈ రికార్డు కేఎల్ రాహుల్ పేరిట ఉండేది. రాహుల్ 2820 బంతుల్లో 4000 పరుగుల మార్కును చేరుకున్నాడు. సూర్యకుమార్ తన వేగవంతమైన బ్యాటింగ్‌తో ఆ రికార్డును బద్దలు కొట్టాడు. ఐపీఎల్ చరిత్రలో ఓవరాల్‌గా చూస్తే... క్రిస్ గేల్, ఏబీ డివిలియర్స్ (ఇద్దరూ 2658 బంతుల్లో) తర్వాత అత్యంత వేగంగా ఈ ఘనత సాధించిన మూడో ఆటగాడిగా సూర్యకుమార్ నిలిచాడు. ఇదే మ్యాచ్‌లో రవి బిష్ణోయ్ బౌలింగ్‌లో తన ఇన్నింగ్స్‌లో తొలి సిక్సర్ కొట్టడం ద్వారా ఐపీఎల్‌లో 150 సిక్సర్లు పూర్తి చేసుకున్న మరో మైలురాయిని కూడా సూర్య దాటాడు. ఈ మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ అద్భుతంగా ఆడి కేవలం 28 బంతుల్లోనే 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 54 పరుగులు చేశారు.

# దేశంలో ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వ దాడులు హత్యాకాండను తక్షణమే ఆపాలి







**అడవులను, అటవీ ఖనిజ సంపదలను బడా కార్పొరేట్లకు కట్టబెట్టడాన్ని ఉపసంహరించుకోవాలి**
**కామ్రేడ్ గుర్రం విజయ్ కుమార్ సిపిఐ (ఎం-ఎల్) కేంద్ర కమిటీ నాయకులు**
**ఆల్ ఇండియా కేత్ మజ్దూర్ కిసాన్ సభ అధ్యక్షురాలు**

**ములుగు జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆల్ ఇండియా కేత్ మజ్దూర్ కిసాన్ సభ మరియు అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో దేశంలో ముఖ్యంగా మధ్య భారతంలో ఆదివాసులపై కేంద్ర ప్రభుత్వ దాడులు అత్యాకాండను తక్షణమే ఆపాలని, అడవులను అటవీ ఖనిజ సంపదలను బడా కార్పొరేట్లకు కట్టబెట్టడాన్ని ఉపసంహరించుకోవాలని, ఆదివాసీల పై జరుగుతున్న హత్యాకాండలపైన సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జికే విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, 1/70, పేసా, అటవీ హక్కుల చట్టం 2006ను అమలు చేయాలని, ఆదివాసీల భూమి హక్కును, జీవించే హక్కును, ప్రశ్నించే హక్కును, పోరాడే హక్కును కాలరాయణాన్ని నిరసిస్తూ కామ్రేడ్ బొర్ర ఆనంద్ తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు, కామ్రేడ్ పల్లెబోయిన స్వామి, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు అధ్యక్షతన సదస్సును నిర్వహించడం జరిగినది. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా సిపిఐ (ఎంఎల్) కేంద్ర కమిటీ నాయకులు కామ్రేడ్ గుర్రం విజయ్ కుమార్ హాజరై ఈ క్రింది విధముగా ప్రసంగించారు. నాడు బ్రిటిష్ తెల్లదొరలు అటవీ ఖనిజ సంపదలను దోచుకొని వెళ్తుంటే ఆదివాసీలు, గిరిజనులు ఎదురు తిరిగారు. భారతదేశంలోని అటవీ ఖనిజ సంపదను వజ్రాలను, బంగారుగనులను సైతం బ్రిటిష్ వారు కొల్లగొట్టారు. నాడు బ్రిటిష్ వారి దాష్టికాన్ని కొమురం భీం, బిర్సా ముండా, రాంజీ గోండు, అల్లూరి, ఆజాద్, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ తదితరులు ప్రశ్నించారు. ఎదిరించారు. వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడుతూ తుపాకి గుళ్ళకు గుండెలొడ్డారు. ఉరిత్రాళ్లను గేలి చేశారు. మర తుపాకుల్ని మట్టి కరిపించారు. వారి అమరత్వం ఆదివాసులను గిరిజనులను చైతన్యపరిచింది. పోరుబాటల్లో ప్రజలు ఉవ్వెత్తున దుమీకేలా వారి రక్తాన్ని మరిగించింది. పోరాడనిదే దాస్య సుంకలాలను ఛేదించలేమని ప్రజలంతా ఉద్యమించేలా ప్రేరేపించింది. దోపిడి, పీడనలను తుద ముట్టించనిదే బానిస సంకెళ్లు తెంచలేమని ఉక్కు పిడికిళ్ళు బిగించి అక్రమ నిర్బంధాలను, అక్రమ కేసులను, జైలు గోడలను బద్దలు గావించింది. ఫలితంగా తెల్లదొరల నుండి నల్ల దొరల చేతుల్లోకి అధికారం బదిలీ అయింది. దానినే ఈ నల్ల దొరలు స్వాతంత్రం సిద్ధించిందని ప్రతి ఒక్కరికి కష్టాలు తీరాయని, దోపిడీ పోయిందని, స్వేచ్ఛగా జీవించవచ్చని, ప్రజాస్వామ్యం పరిడవిల్లపోతుందని గొప్పలు పలికారు. అవన్నీ నీటి మీది మూటలుగానే మారాయి. బడా బూర్జువా, బడా భూస్వామ్య, బడా బడా నిరంకుశ పాలకులు, కార్పొరేట్లకు ఈ దేశాన్ని కుళ్ళు గుత్తగా అమ్మడం మొదలుపెట్టారు. పీడితులను, తాడితులను నిరంతరం దోపిడీ చేస్తున్నారు. ఒక మనిషిని వేరొక మనిషి, ఒక తెగను మరొక తెగ, ఒక జాతిని వేరొక జాతి, ఒక సమూహం మరొక సమూహాన్ని తుదముట్టించే చర్యలకు తెగబడుతున్నారు. కులం, మతం వికృత రూపం దాల్చింది. దేశంలోని కులాల మధ్య కుంపట్లను రగిలించాయి. మత విద్వేషాలు రెచ్చగొడుతూ ఫాసిజం రూపంలో విజృంభిస్తుంది. నేడు దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారాన్ని అడ్డుపెట్టుకొని దేశాన్ని మొత్తం కుళ్ళు గుత్తగా దొంగిలిస్తున్నారు. స్వదేశీ పేరుతో విదేశీ సంస్థలతో చేతులు కలిపి దేశ సంపదను మొత్తం స్వాహా చేస్తున్నారు. నాడు బ్రిటిష్ వారు చేసిన దోపిడీ పద్ధతులను, ఎత్తుగడలనే నేడు బిజెపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయి. విభజించు పాలించు ద్వందనీతిని అవలంబిస్తున్నాయి. దేశంలోని ఆదివాసీల పైన, గిరిజనుల పైన, ఇతర నిరుపేదల పైన ముఖ్యంగా మధ్యభారతంలోని ఆదివాసీల పైన మారణకాండను మోడీ - షా ప్రభుత్వం కొనసాగిస్తున్నది. ముఖ్యంగా ఆదివాసీలను అడవుల నుండి కాళీ చేయించేందుకు పూనుకుంటున్నాయి. అక్కడ జీవిస్తున్న ఆదివాసి, గిరిజన గ్రామాలను తగులబెడుతున్నాయి. వారందరినీ బేస్ క్యాంపులలో బందీలుగా నిర్బంధిస్తున్నాయి. సాల్వాజుడుం, ఆపరేషన్ కాగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటున్నాయి. క్రూరమైన హత్యాకాండకు తెగబడుతున్నాయి. చత్తీస్గఢ్ రాష్ట్రంలో ఆదివాసీలను ఎన్కౌంటర్ల పేరిట హత్యగావిస్తున్నాయి. ఆదివాసి జాతిని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హతమార్చున్నాయి. ఈ క్రూరమైన హత్యాకాండను భారతదేశంలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మేధావులు, ఉద్యమకారులు, ఆలోచనపరులు తీవ్రంగా ఖండిస్తూ ముందుకు రావాలని కోరుతున్నాము. అలాగే దీనిని ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని మానవ హక్కుల ఉల్లంఘన కింద, పౌర హక్కుల ఖననం కింద ప్రత్యేక విచారణ చేపట్టి మోడీ-షా లను దోశులుగా విచారించి, శాంతిని నెలకొల్పే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. వేల సంవత్సరాలుగా అక్కడే పుట్టి అక్కడే జీవనం సాగిస్తున్న ఆదివాసీలను హత్య చేయడాన్ని సుప్రీంకోర్టు సుమోటో కేసుగా చేపట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విచారించి ఈ మారణకాండను ఆపాలని కూడా డిమాండ్ చేస్తున్నాం. ఆదివాసి ప్రజలు జల్, జంగిల్, జమీన్ కోసం ఉద్యమిస్తున్నారు. వారు ఈ దేశ సంపదను కాపాడుతున్నారు. కానీ బ్రిటిష్ వారు బదలాయించిన అధికారాన్ని చేతబట్టిన బడా బూర్జువా, బడా భూస్వామ్య, బడా నిరంకుశ పాలకులు కార్పొరేట్లతో, మల్టీ నేషనల్ కంపెనీలతో, ఆధాని, అంబానీలతో చేతులు కలిపి ఈ మూలవాసులైన ఆదివాసీలను, గిరిజనులను నిరుపేదలను చంపుతున్నది ఖనిజ సంపదలను దోచుకుంటున్నది దీనిని ప్రశ్నించే గొంతులను కలలను నలిపివేస్తున్నది. వారిపై ఉక్కు పాదం మోపుతున్నది. మేధావులను, ఉద్యమకారులను, ప్రగతిశీల శక్తులను తమ కిరాయి గుండాల చేత చంపుతున్నది. మణిపూర్ అస్సాం, పంజాబ్ ,కాశ్మీర్ తదితర రాష్ట్రాలలో మతాలను రెచ్చగొట్టి అంతులేని హత్యాకాండ కు పోనుకుంటున్నది. దేశాన్ని కొల్లగొడుతున్నది. అడవిని, అడవిలోని సహజ సంపదలను రక్షించుకునేందుకు సాగిస్తున్న ఆదివాసీలకు, ఉద్యమాలకు ప్రతి ఒక్క పౌరుడు బాసటగా నిలబడాల్సిన తరునం ఆసన్నం అయింది. మొత్తం మధ్య భారతంలోని ఖనిజాలను మైనింగ్ పేరుతో, ఓపెన్ కాస్ట్ పేరుతో , విమానాశ్రమాల పేరుతో, పర్యాటక కేంద్రాల పేరుతో, ఆదివాసీ సమూహాలను అడవుల నుండి, గూడాల నుండి గెంటివేసే విధానాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయి. బడా కార్పొరేట్ సంస్థల నుండి అడవులలోని అపారమైన సహజ సంపదలను, ఖనిజ నిక్షేపాలను, వనరులను ఈ దేశ ప్రజలే అనుభవించే హక్కు ఉందని పోరాడుతున్న అడవి బిడ్డలపై ఉక్కు పాదం మోపుతున్నాయి.ఆదివాసీల పోరాటాల మూలంగా షెడ్యూల్ 5 షెడ్యూల్ 6 లో వారి రక్షణ కోసం ఎన్నో చట్టాలను అవకాశాలను కల్పించిన రాజ్యాంగం హక్కులను కూడా కాలరాస్తున్నది. ఆదివాసీల హక్కులకు విఘాతం కలిగించేలా నిర్ణయాలు తీసుకుంటున్నాయి.1/70 చట్టం, పేసా, అటవీ హక్కుల చట్టం 2006, ఆదివాసుల గూడాలలో ఆదివాసులదే అధికారం అమలుకై రెండు వందల సంవత్సరాల పైగా ఆదివాసులు ఉద్యమిస్తున్నారు. ఆదివాసులు జీవిస్తున్న అటవీ ప్రాంతాలలో చట్టాలకు పూర్తి విరుద్ధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్బంధాన్ని అమలు చేస్తున్నాయి. ఆదివాసులను నిర్వాసితులను చేస్తున్నాయి. అలాగే పంజాబ్, ఢిల్లీ, రాజస్థాన్ తదితర రైతులపై నిర్బంధాన్ని మోపి రైతు వ్యతిరేక చట్టాలను ముందుకు తెచ్చాయి. ఇటు కార్మికుల ఐక్యతను చీల్చి నీరుగార్చేందుకు వారి శ్రమను దోపిడీ చేసేందుకు 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడు లుగా తెచ్చింది. రైతులు కార్మికులు ప్రజలు ఆదివాసీలు జీవించే సాధారణ సైతం కాలరాస్తున్నాయి. పాలకులు అధికారం చేపట్టి ముందు ప్రమాణం చేసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారు. రాజ్యాంగాన్ని పూర్తి ఉల్లంఘిస్తూ ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నారు. దేశాన్ని వల్లకాడుగా చేసేందుకు పూనుకుంటున్నారు. అందువల్లనే నేడు మధ్యభారతంలో ప్రత్యేకించి చత్తీస్గఢ్ రాష్ట్రంలో ఆదివాసుల మీద పెద్ద ఎత్తున అణచివేత, నిర్బంధం హత్యాకాండలకు తెగబడుతున్నారు. ఆపరేషన్ కగారు పేరిట సాగుతున్న ఆదివాసి జాతి హననానికి పూనుకుంటున్నారు. ఇలాంటి పాలకవర్గాల నీతి బాహ్యమైన, దుర్మార్గమైన చర్యలను కుట్రలను ప్రతి ఒక్క పౌరుడు ఖండించాలని కోరుతున్నాము. అలాగే మధ్యభారతంలో స్వేచ్ఛ సౌభ్రాతుత్వం, లౌకికవాదం, దోపిడీ, పీడనలు లేకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు రాజకీయ పార్టీలు ప్రగతిశీల శక్తులు ముక్తకంఠంతో ఖండించాలని కోరుతున్నాం. నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాల మూలంగా ఆదివాసులకు, పేదలకు లక్షలాది ఎకరాల భూమిని సాధించిపెట్టిన ఘనత విప్లవకారులదే, దున్నేవాడికే భూమి నినాదంగా కర్తవ్యాన్ని చేపట్టి వ్యవసాయక విప్లవాన్ని నిర్సుగా చేసుకుని ఈ దేశం నూతన ప్రజాస్వామ్య విప్లవాన్ని విజయవంతం చేసేందుకు విప్లవ పార్టీ నడుము కట్టింది. దేశంలో విప్లవకార్లు, నక్సలైట్ అన్న పదం లేకుండా చేస్తానని మోడీ- షాలు ప్రతినబూనుతున్నారు. నాడు బ్రిటిష్ దొరల పోకడను, నేటి మతఛాందసవాదులైన మోడీ- షాలు అనుసరిస్తున్నారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారు. సర్వమత సమ్మేళనం జీవించే హక్కును, ప్రశ్నించే హక్కును అణచివేస్తున్నారు. ఈ విధానాలను మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థులు, యువజనులు, రైతులు, కార్మికులు ప్రతిఘటించాలని కోరుతున్నాం. నాడు బ్రిటిష్ వారు సైన్యాన్ని దించి ఆదివాసులను, గిరిజనులను తుద ముట్టించినట్లుగా నేడు మోడీ- షాలు స్వాతంత్ర దేశంలో ఆదివాసి గూడాల సమీపంలో లక్షలాదిమంది పోలీసులను, సరిహద్దు భద్రతా దళాలను దింపింది. అక్కడ క్యాంపులు పెట్టి ఆదివాసుల మనుగడను వారి జీవితాన్ని అల్లకల్లోలం చేస్తున్నది. అడుగడుగున సోదాలు, హత్యలు, దాడులు, వేధింపులు అక్రమ అరెస్టులు ఎన్కౌంటర్ల పేరిట ఆదివాసులను చంపుతున్నది. గత సంవత్సర కాలంగా వందలాది మంది ఆదివాసీలను సైనిక బలగాల చేత హత్యగావిస్తుంది. ఆదివాసి జాతి హననానికి పూనుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే తమ వైఖరిని మార్చుకోవాలని, లేనియెడల దేశంలోని ప్రజాస్వామిక మేధావి, విద్యార్థి, ఉద్యోగుల నిరసనను ఎదుర్కోక తప్పదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. అలాగే ములుగు జిల్లాలోని కర్రెగుట్టపై మోహరించిన కేంద్ర బలగాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తు తన ఉపన్యాసాన్ని ముగించారు. ఈ సదస్సును ఉద్దేశించి కామ్రేడ్ బొక్కల భాస్కర్ ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి, కామ్రేడ్ ప్రసాద్ అన్న ఏఐకేఎంకేఎస్ జాతీయ నాయకులు, కామ్రేడ్ కిమిడి ఉప్పలయ్య తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కామ్రేడ్ మొగిలి ప్రతాపరెడ్డి ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు, కామ్రేడ్ ఈర్ల పైడి తెలంగాణ రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు, కామ్రేడ్ ఆరేల్లి కృష్ణ సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు,ఇఫ్టు రాష్ట్ర నాయకులు నున్న అప్పారావు, కర్నాటి సమ్మయ్య రైతుశ్వారాజ్య వేదిక నాయకులు,దేవేందర్ విద్యావంతుల వేదిక భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు, ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు నెమలి నర్సయ్య,దళిత బహుజన రాజ్యాధికార సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆధివాసులపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడులను ఖండిస్తూ తమ ఉపన్యాసాలు ఇవ్వటం జరిగింది. సదస్సు అనంతరం డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ నుండి ములుగు ప్రభుత్వ హాస్పిటల్ వరకు ప్రదర్శన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రెండు రైతుకూలీ సంఘాల నాయకులు,ప్రజా సంఘాల నాయకులు అరుణోదయ కళాకారులు పాల్గొన్నారు.

## ప్రజలకు అండగా ఉంటాం.. వారికోసం పోరడాదాం

**డప్పు కళాకారులకి టీ షర్ట్స్ పంపిణీ చేసిన రఘువంశీగౌడ్**
**బీసీ సెల్ అధ్యక్షులు రఘువంశీ గౌడ్**

**ఐనవోలు: (జై భీమ్ న్యూస్)**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 2001లో ఆవిర్భవించి.. 13 ఏళ్లు ఉద్యమ పార్టీగా.. తొమ్మిదిన్నరేళ్లు అధికార పార్టీగా.. ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీగా భిన్నపాత్రలు పోషిస్తున్న భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సంబరాలు జరుపుకుంటోంది. తెలంగాణ రాష్ట్ర సమితిగా మొగ్గ తొడిగిన పార్టీ.. 2014లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడగానే తొలి ప్రభుత్వంగా అధికారంలోకి వచ్చింది.ఎనిమిదేళ్ల తర్వాత జాతీయస్థాయిలో విస్తరించాలనే లక్ష్యంతో 2022లో 'భారాస'గా రూపాంతరం చెంది..ఇప్పుడు రజతోత్సవ సభ ద్వారా తిరిగి సత్తా చాటుతోంది.భారాస పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈరోజు డప్పు కళాకారుల బృందానికి బిఆర్ఎస్ పార్టీ తరుపున గడ్డం రఘువంశీ గౌడ్ టిషర్ట్స్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తంపుల మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ చందర్ రావు, మండల ఇంచార్జ్ గుజ్జు గోపాల్ రావు,కోఆప్షన్ మెంబెర్ ఉస్మాన్ అలీ, మాజీ సర్పంచ్ సురేష్, మాజీ సర్పంచ్ కావటి స్వామి, పట్టపురం ఎల్లగౌడ్, దుపెల్లి కొమురయ్య, లింగయ్య, దేవదాస్ ,డప్పు కళాకారులు మొలుగురి సంజీవ బృందం తదితరులు పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# పోలీసులు మీ డైరీలో రాసుకోండి మళ్ళీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

**మాజీ సీఎం కేసీఆర్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

బిఆర్ఎస్అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తి లో ఏర్పాటు చేసిన రజతోత్సవ సభ ప్రాంగణానికి చేరుకున్నారు. ఆదివారం సాయంత్రం ఆయన ప్రత్యేక హెలికాప్టర్లో సభాస్థలికి విచ్చేశారు. హెలిక్యాప్టర్ ల్యాండ్ అయిన వెంటనే పార్టీ నేతలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు ఎమ్మె ల్యే పల్లా రాజేశ్వరరావు,తో పాటు పలువురు ముఖ్య నేతలు కేసీఆర్ ను వేదిక వద్దకు ఆహ్వానించారు. హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టహాసంగా ప్రారంభమైంది. ముందుగా జమ్మూకశ్మీర్‌లోని పెహల్గాం ఉగ్రదాడి మృతులకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ.. కన్నతల్లి, జన్మభూమి ని మించిన స్వర్గం లేదని అన్నారు. వరంగల్ మామూలు నేల కాదు.. ఎంతోమంది వీరుల్ని కన్న గడ్డ అని చెప్పారు. ఇవాళ ఈ గడ్డ మీద బీఆర్ఎస్ సభ పెట్టుకోవడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. సరిగ్గా 25 ఏళ్ల క్రితం ఇదే రోజున గులాబీ జెండా ఎగిరిందని గుర్తుచేశారు. ఆ నాడు గులాబీ జెండాను ఎంతో మంది అవమానించారని చెప్పారు. కానీ ఎనాడూ నిరాశ చెందలేదని.. నిర్విరామంగా పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించా మని అన్నారు. ఉద్యమం జెండా ఎట్టి పరిస్థితుల్లో దించే ప్రసక్తే లేదని కార్యకర్తలను మాటిచ్చాను.. జెండా దించితే నన్ను రాళ్లతో కొట్టాలని స్వయంగా చెప్పానని గుర్తుచేశారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రాణాలు పోయే పరిస్థితి వచ్చినా జెండా దించలేదని అన్నారు. చీకట్లను పారద్రోలి తెలంగాణలో వెలుగులు తీసుకొచ్చామని తెలిపారు. వలసవాదుల నుంచి తెలంగాణకు విముక్తి కల్పించామని తెలిపారు.

**పోలీసులు ఇవ్వాళ డైరీలో రాసుకోవాలి..**

పోలీసులు ఎందుకు తొందర పడుతున్నారు. బిఆర్ఎస్ సోషల్ మీడియా యాక్టివిస్టులను ఎందుకు అరెస్టుచేస్తున్నారు. పోలీసులు ఇవ్వాళ ఇంటికి వెళ్లాక డైరీలో రాసుకోండి, మళ్లీ వచ్చేది టిఆర్ఎస్ ప్రభుత్వమే అది ఆపడం ఎవరి తరం కాదన్నారు కేసీఆర్. ఇవాళ బిఆర్ఎస్ సభ పెట్టుకుంటే పోలీస్ లు అడ్డంకులు సృష్టించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన టిఆర్ఎస్ ప్రభంజనం ఎవరు ఆపలేరు అని ఆయన అన్నారు. సోషల్ మీడియాలో ప్రశ్నించిన వారిపై పోలీసులు కేసులు ఎందుకు పెడుతున్నారని ఆయన ప్రశ్నించారు. అయినా పోలీసులకు రాజకీయాలు ఎందుకు అని ఆయన అన్నారు. మా కార్యకర్తలపై కేసులు ఎందుకు పెడుతున్నారని ఆయన నిలదీశారు. కార్యకర్తలకు బి ఆర్ ఎస్ లీగల్ సెల్ అండగా ఉంటుం దన్నారు. ఇప్పటినుండి నేను బయటకు వస్తా ప్రజల తరఫున పోరాడుతాన న్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు ఎంతో గోసపడ్డారని తెలిపారు. ఆనాడైనా, ఈనాడైనా, ఏనాడైనా తెలంగాణకు శత్రువు కాంగ్రెస్ పార్టీనే అన్నారు. తెలంగాణ సాధించుకొస్తామని బయల్దేరిన ఉద్యమకారు ల్ని ఇందిరా గాంధీ ప్రభుత్వం పిట్టల్లా కాల్చేసిందని తెలిపారు. మళ్లీ అలాంటి కాంగ్రెస్ ప్రభుత్వమే రాష్ట్రంలో అధికారంలో ఉంది.. ప్రజలంతా గమనించాలని సూచించారు.



## గత సీఎం పరిపాలన వల్ల ధనిక రాష్ట్రం అప్పులపాలైంది

**అప్పులున్నా.. ప్రజలకు సంక్షేమం అందిస్తున్నాం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

భారాస అధినేత కేసీఆర్ మనసంతా విషంతో నిండిపోయిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆయన ప్రసంగం మొత్తంలో కాంగ్రెస్‌ను విలన్‌లా చిత్రీకరించడం తప్ప ఇంకేమీ లేదని విమర్శించారు. మంచి సలహాలు, సూచనలు ఇస్తారేమోనని కేసీఆర్ ప్రసంగం విన్నామని, అందులో ఏమీ లేదని ఎద్దేవా చేశారు. భారాస రజతోత్సవాల సందర్భంగా ఎల్కతుర్తిలో కేసీఆర్ చేసిన ప్రసంగంపై పొంగులేటి మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ తీరును తప్పుబట్టారు. "గత సీఎం పరిపాలన వల్ల ధనిక రాష్ట్రం అప్పులపాలైంది. అప్పులున్నా.. ప్రజలకు సంక్షేమం అందిస్తున్నాం. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్‌ను విలన్‌గా చిత్రీకరిస్తున్నారా? కడుపంతా విషం నింపుకొని కేసీఆర్ మాట్లాడటం బాధ కలిగించింది. రెండుసార్లు భారాసకు అధికారం ఇస్తే.. ఎలా కొల్లగొట్టారో ప్రజలు గమనించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి.. మంచి సలహాలు ఇస్తారని ఎదురుచూశాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఐదారు పర్యాయాలు అసెంబ్లీ జరిగింది. కేవలం రెండుసార్లే కేసీఆర్ వచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి కూడా కేసీఆర్ వెళ్లలేదు. కేసీఆర్ దొర మాదిరిగా పరిపాలిస్తే.. మా ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలకు అందుబాటులో ఉంది. ప్రజలకు కాంగ్రెస్ అందిస్తున్న మంచి పాలన గురించి తట్టుకోలేక కేసీఆర్ విషం కక్కారు. గతంలో వరి వేస్తే ఉరి అని చెప్పి.. కేసీఆర్ మాత్రం 150 ఎకరాల్లో వరి వేశారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు కేసీఆర్ మాట్లాడుతున్నారు. గత భారాస ప్రభుత్వం కాంట్రాక్టర్లకు రూ.82 వేల కోట్లు బకాయిలు పెట్టింది. సర్పంచులకు కాంగ్రెస్ బకాయిలు పెట్టిందని కేసీఆర్ అంటున్నారు. మా ప్రభుత్వం వచ్చాక సర్పంచులే లేరు. మా ప్రభుత్వంలో సర్పంచులు ఒక్క రూపాయి పని కూడా చేయలేదు. అధికారంలోకి రావాలని కేసీఆర్ పగటికలలు కంటున్నారు. భారాస సభకు ఆటంకాలు సృష్టించామని కేసీఆర్ ఆరోపించారు. సభకు అసలు ఆటంకం సృష్టించలేదు.. మేం ఇబ్బంది పెట్టి ఉంటే సభ జరిగేదా? ఆ పార్టీ నేతలు అడిగినన్ని బస్సులను సభకు పంపాం. గత సీఎం పరిపాలన వల్ల ధనిక రాష్ట్రం అప్పులపాలైంది అని శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు.

## జై బాపు, జై భీం, జై సంవిధాన్ పాదయాత్రలో ఏఐసీసీ సెక్రటరీతో కలిసి పాల్గొన్న వరంగల్ కుడా చైర్మన్




**వరంగల్ జై భీమ్ న్యూస్**

జై బాపు, జై భీం, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా హుజురాబాద్ మండలంలోని కనుకులగిద్ద గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రలో ముఖ్య అతిథులుగా ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్, కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గారు, జై బీమ్, జైబాపు, జై సంవిధన్ కరీంనగర్ జిల్లా ఇంచార్జి రుద్ర సంతోష్ గారు, గ్రంధాలయ చైర్మన్ సత్తు మల్లేష్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, వెలిచాల రాజేందర్ రావు, హనుమకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పింగిలి వెంకట్రామ్ నర్సింహా రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా.. మరణించిన వారికి సంతాపంగా కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, బ్లాక్ కాంగ్రెస్ మండలాల, పట్టణ, గ్రామ శాఖల అధ్యక్షులు, మాజీ మండలల, పట్టణాల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, అనుభంద సంఘాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రామప్ప దేవాలయాన్ని సందర్శించిన మిస్ ఇండియా నందిని గుప్తా

**ములుగు జిల్లా జై భీమ్ న్యూస్**



యునెస్కో గుర్తింపు పొందిన ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లోని రామప్ప దేవాలయా న్ని 2023 మిస్ ఇండియా విజేత నందిని గుప్తా ఆదివారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆమెకు స్వాగతం పలికారు. నందిని గుప్తా రామలింగేశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు. పర్యాటక శాఖ జిల్లా అధికారి శివాజీ నేతృత్వంలో టూరిజం గైడ్లు ఆమెకు రామప్ప ఆలయ చరిత్ర, రామప్ప లోని మదనిక సాలబం జికల చరిత్రను వివరించారు. అద్భుత నిర్మాణ రీతులు, అపురూప శిల్ప సంపదకు నెలవైన రామప్ప ఆలయం జగద్విఖ్యాతం, కాకతీ యుల నిర్మాణాల్లో తల మానికం. రాళ్లను కరిగించి పోతపోసి మలిచిన శిల్పాలను ఆమె ఆసక్తిగా తిలకించారు. అయితే మే 7 నుంచి 31 వరకు హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ పోటీలు జరనుండగా ఈ పోటీల్లో పాల్గొనే వివిధ దేశాల సుందరీమణులకు రాష్ట్రంలోని పలు ప్రముఖ పర్యాటక ప్రాంతాలను చూపేలా ప్రభుత్వం కార్యాచరణ చేసింది. అందులో భాగంగా మే 14న సుందరీమణులు రామప్పకు రానున్నారు. కానీ అంతకంటే ముందుగానే రాజస్థాన్‌కు చెందిన మిస్‌ఇండియా రామప్పను సందర్శించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

ఐనవోలు జిల్లా పరిషత్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు (2009-2010 పదో తరగతి బ్యాచ్) ఆదివారం పాఠశాలలో సమ్మేళనమయ్యారు. విద్యార్థు లందరూ ఒకరినొకరు ఎంతో అప్యాయంగా పలకరించుకుని చిన్ననాటి మధుర స్మృతులను తలుచుకున్నారు. అప్పటి ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ సింగ్,శ్యామ్ సుందర్,రాములు, చంద్రమౌళి, యాకన్న, మధుసూదన్,నాయుడు, కిషన్ రావు, రాణిలను ఘనంగా సన్మానించారు.మధుర గీతాలు, జోక్స్, పలకరింపులు చేసుకుంటూ ఆట పాటలతో సరదాగా గడిపారు.సుదూరు ప్రాంతాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చిన్న నాటి స్నేహితులను కలసుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ అందరూ ఇలా ఎప్పుడూ సంతోషముగా ఉండాలని, సరదాగా గడపాలని, కుటుంబ భాధ్యతలు గుర్తు పెట్టుకుని సంతోషంగా ఉండాలని ఒకరికొకరు సహాయం చేసుకోవాలని చెప్పారు.




## దయ్యాలు వేదాలు వల్లించినట్టు మాట్లాడిన కెసిఆర్

**ధరణి తీసుకొచ్చి కెసిఆర్ కుటుంబం కొరకే.**
**వీసం సురేందర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఎల్కతుర్తి బహిరంగ సభలో కెసిఆర్ మాయమాటలు చెప్పి మరోసారి తెలంగాణ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నాడు ఆయన అధికారంలో ఉన్నప్పుడు రైతులం గాని పేద ప్రజలను గాని కనీసం పార్టీ నాయకులు పట్టించుకోలేదు ఈ రోజు రైతుల పైన ప్రేమ చూపడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నది రైతు రుణమాఫీ చేస్తానని చెప్పి పది సంవత్సరాల్లో ఏ ఒక్క రైతుకు కూడా రుణమాఫీ చేయలేదు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆర్థిక సంక్షేమలో ఉన్న ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగింది రైతులు పండించిన పంటలకు ప్రభుత్వ మద్దతు ధర కొనుగోలు చేసి రైతులకు వరి ధాన్యానికి 500 రూపాయలు బోనసు చెల్లించడం జరిగింది మీ ప్రభుత్వంలో రైతులు కొనుగోలు సెంటర్ లేక రోడ్లిక్కి ధర్నా లు చేసి లారీలు ట్రాక్టర్ ల లో సొంత పైసలు పెట్టి వడ్లు తరలించడం జరిగింది అయ్యా కేసీఆర్ ఈరోజే ఫామ్ హౌస్ నుండి పండుకొని లేచి రైతుల గురించి మాట్లాడే ముందు మీరూ ఒకసారి మాట్లాడే ముందు రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు సెంటర్లు మార్కెట్ నుంచి రిపోర్ట్ తెప్పించుకొని మాట్లాడవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. రైతే రాజు అని నిరూపించి వ్యవసాయం పండుగలా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరూపించడం జరిగింది. కష్టకాలంలో కూడా రైతు భరోసా రైతులకు ఇవ్వడం జరుగుతుంది. ఈ రోజు దయ్యాలు వేదాలు వల్లించినట్టు మాట్లాడినారూ ధరణి తీసుకొచ్చి కెసిఆర్ కుటుంబం కొరకే. ప్రస్తుతం భూ భారతి చట్టం తీసుకొచ్చి రైతులకు ఎంత మేలు చేయడం జరిగిందని వీసం సురేందర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వరంగల్. జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.



## పాక్ తో యుద్ధం వద్దన్న సిద్ధరామయ్య..

**కర్ణాటక సీఎం సిద్ధరామయ్య వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు**
**సీఎం స్థాయి వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడమేంటన్న యెడియూరప్ప**
**సిద్ధరామయ్య దేశానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్**

పాకిస్తాన్‌తో యుద్ధం వద్దంటూ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారాన్ని రేపాయి. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి బీఎస్ యెడియూరప్ప, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్ధరామయ్య వ్యాఖ్యలు 'పిల్ల చేష్టల' మాదిరిగా ఉన్నాయని యెడియూరప్ప విమర్శించారు. దేశమంతా ఐక్యంగా ఉండాల్సిన సమయంలో ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆయన పదవికే అవమానకరమని, వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని యెడియూరప్ప డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్ర కూడా ఘాటుగా స్పందించారు. మైనారిటీల కోసమే సిద్ధరామయ్య ఈ వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా, ముఖ్యంగా కాశ్మీర్ ఉగ్రదాడి నేపథ్యంలో, సిద్ధరామయ్య వ్యాఖ్యలు పూర్తిగా అసంబద్ధమని, క్షమించరానివని అన్నారు. భారతదేశం ఎప్పుడూ యుద్ధాన్ని కోరుకోదని, కానీ దేశాన్ని రక్షించుకోవాల్సి వస్తే వెనకాడదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి తన వ్యాఖ్యలకు గాను దేశానికి క్షమాపణ చెప్పాలని విజయేంద్ర పునరుద్ఘాటించారు.